'ఎడ్యుకేషన్ ఫెయిర్' పోస్టర్ ఆవిష్కరణ

వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ చౌరస్తా, మే 2 : ఉప్పల్ శిల్పారామంలో మే 25, 26 తేదీల్లో తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'ఎడ్యుకేషన్ ఫెయిర్' ప్రచార వాల్ పోస్టర్‌ను గురువారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత విద్యను చదవాలనుకునే విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాజ శ్రేయస్సు కోసం విద్యా సమితి చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పెండెం తారక్ గౌడ్, అధ్యక్షుడు అందె రవి కుమార్, శ్యామ్‌రెడ్డి, డీజే రమేశ్, రాము గౌడ్, కేవీడీఎస్ఎస్ అధ్యక్షుడు జేరిపోతుల పరశురామ్, ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకన్న, బీఆర్ఎస్ నాయకులు రావెల రవి, కొమ్ము రాజు పాల్గొన్నారు.

హోం ఓటింగ్ వంద శాతం పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

అధికారులకు సూచనలిస్తున్న అడిషనల్ కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రాధిక గుప్త

స్టేషన్ ఘన్‌పూర్, మే 2 : శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జరిగే హోం ఓటింగ్‌ను వంద శాతం పూర్తయ్యేలా చూడాలని జనగామ అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, హనుమకొండ అదనపు కలెక్టర్ రాధికా గుప్త అధికారులను ఆదేశించారు. గురువారం నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల హోం ఓటింగ్, ఫెలిసిటేషన్ సెంటర్‌ను వారు పరిశీలించారు. 40 శాతం అంగవైకల్యం కలిగిన వారు, 85 ఏళ్లు దాటిన వృద్ధులు తమ ఓటు హక్కును ఇంటి వద్ద నుంచేవినియోగించుకునేలా ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. నియోజకవర్గంలో మొత్తం 444 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో డీఎస్ వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూ సేకరణ) వల్లెం సుహాసిని, స్టేషన్‌ఘన్‌పూర్, ధర్మసాగర్, జఫర్‌గఢ్ తహసీల్దార్లు డీ వెంకటేశ్వర్లు, సదానందం, ఆంజనేయులు, డీటీలు విజయకుమార్, రాజేశ్‌కుమార్, ఆర్ఐ అర్జున్ పాల్గొన్నారు. కాగా, శుక్రవారం నుంచి పదిటీంలతో నియోజకవర్గంలో హోం ఓటింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు.

హోం ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పాలకుర్తి రూరల్ : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వృద్ధులు, దివ్యాంగులకు హోం ఓటింగ్ నిర్వహించనున్నట్లు ఏఆర్‌వో, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్ర, శనివారాల్లో పాలకుర్తి నియోజక వర్గంలో మొదటి దశలో హోం ఓటింగ్ ఉంటుందన్నారు. నియోజక వర్గంలో 269 మంది హోం ఓటింగ్‌లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ నెల 8న రెండో దశ హోం ఓటింగ్ ఉంటుందని చెప్పారు. ఇందుకోసం 8బృందాలుగా ఎన్నికల అధికారులను నియమించినట్లు వివరించారు. సిబ్బంది ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ రోజు ఉదయం ఎన్నికల ఏజెంట్లకు మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. తహసీల్దార్లు టీ వెంకటేశం, ఆంజయ్య, శ్రీనివాస్, హుస్సేన్, డీటీలు రామారావు, వేణుగోపాల్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో హరిశ్‌రాజ్

పాలకుర్తి రూరల్, మే 2 : జిల్లాలోని అన్ని ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్యాధికారి బీ హరీశ్‌రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో జిల్లా స్థాయి సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రాజు మాట్లాడుతూ ప్రసవాల సంఖ్య పెంచడంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దవాఖానల్లో వైద్యులు 24గంటలు అందుబాటు లో ఉండాలన్నారు. గైనకాలజిస్టులను త్వరలోనే నియమిస్తామని హామీ ఇచ్చారు. ఏఎన్ఎంల సబ్‌సెంట్లర్లను తనిఖీ చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనుమతి లేని ఆర్ఎంపీ, పీఎంపీలపై చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు సుగుణకర్‌రాజు, రవీందర్, ఎల్ అశోక్‌కుమార్, సుధీర్, పోగ్రాం అధికారులు భాస్కర్, డీ లింగమూర్తి, బీ రవిరాథోడ్, కర్ణాకర్‌రాజు, డాక్టర్ హరికృష్ణ, అజయ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

బిజినెస్ ఆఫర్

★రూ. 1 లక్ష నుండి 3 లక్షలు వరకు పెట్టుబడి పెట్టువారు సంప్రదించండి. మాది వెజ్, నాన్ వెజ్ పచ్చళ్ల వ్యాపారం. వరంగల్, హన్మకొండ, ఖాజీపేట, స్టేషన్ ఘన్‌పూర్‌లో షాప్స్ ఏర్పాటు కొరకు ఇన్వెస్టర్లు లేదా పార్ట్‌నర్స్ సంప్ర: నెలకు 15 నుండి 45 వేలు వరకు ఉంటుంది. సెల్: 8143909459.
NTW-000

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

నేడు బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

జఫర్‌గఢ్, మే 2 : వరంగల్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ సన్నాహక సమావేశాన్ని శుక్రవారం జఫర్‌గఢ్‌లో నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమావేశానికి ముఖ్య అతిథులుగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య, వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తాటికాయల వరుణ్ కుమార్, పెంతల రాజ్ కుమార్, కోత్వాల కుమార్, కాట కృష్ణ, బొరగాని రాజు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి

బచ్చన్నపేట, మే 2 : మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోలు ఓటరు స్లిప్పుల పంపిణీని వెంటనే పూర్తి చేయాలని తహసీల్దార్ విశాలాక్షి ఆదేశించారు. గురువారం ఆమె పలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 5లోపు వందశాతం స్లిప్పుల పంపిణీ పూర్తి కావాలన్నారు. వివరాలను కార్యాలయంలో అందజేయాలన్నారు. డీటీ ఖాసీం, ఆర్ఐలు శ్రీనివాస్, మున్వరుల్లా ఉన్నారు.

ఈవీఎం మొదటి విడుత ర్యాండమైజేషన్ పూర్తి

జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్ బాషా

ఈవీఎం ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మే 2 : ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం) మొదటి విడుత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంలో ఈసీఐఎల్ నుంచి జిల్లాకు అదనంగా వచ్చిన 2200 బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సీ)ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇంజినీర్లు, ఇతర సాంకేతిక నిపుణుల సమక్షంలో నిర్వహించినట్లు తెలిపారు. అత్యంత పారదర్శకంగా ఈ ప్రక్రియ పూర్తి చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు, సాంకేతిక నిపుణులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

పార్లమెంట్ ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూఢిల్లీ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్ బాషా, డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు అందించారు. సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 77 శాతం ఓటరు స్లిప్పులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే, కొత్తగా ముద్రించిన 4500 ఓటరు గుర్తింపు కార్డులను ఓటర్లకు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చెప్పారు. సీ-విజిల్ యాప్ ద్వారా అందుతున్న ప్రతి ఫిర్యాదును స్వీకరించి, పరిష్కరిస్తున్నామని తెలిపారు. 1950 కాల్ సెంటర్‌కు వస్తున్న కాల్స్‌కు అవసరమైన సమాచారం అందిస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం నుంచి జరుగనున్న పోస్టల్ బ్యాలెట్ స్వీకరణ, హోం ఓటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి

బచ్చన్నపేట, మే 2 : మండలంలోని అన్ని గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనుల వద్ద వసతులు కల్పించాలని ఎంపీడీవో రఘురామకృష్ణ సిబ్బందికి సూచించారు. గురువారం మండలంలోని కట్కూర్‌లో ఆయన ఉపాధి పనులను పరిశీలించి, మస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పని ప్రదేశంలో నీడ, తాగునీటి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి రోజూ రూ.300 కూలి పడేలా పనులు చేయాలన్నారు. మస్టర్లను ఎప్పటికప్పుడు ఆఫీసుకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కృష్ణ, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ ఆచార్యా తదితరులు పాల్గొన్నారు.


కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో రఘురామకృష్ణ

ప్రజాస్వామ్యాన్ని రక్షించి బీజేపీని ఓడించాలి

ప్రొఫెసర్ వెంకటనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ వెంకటనారాయణ

పాలకుర్తి/స్టేషన్‌ఘన్‌పూర్, మే 2 : బీజేపీ నియంతృత్వ పాలన నుంచి దేశాన్ని కాపాడుకునేందుకు ప్రజాస్వామ్యాన్ని రక్షించి, ఆ పార్టీని ఓడించాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. గురువారం పాలకుర్తి మండల కేంద్రంతో పాటు స్టేషన్ ఘన్‌పూర్‌లోని రూరల్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బెలిదె వెంకన్న నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాల్లో వెంకటనారాయణ మాట్లాడారు. సంపన్న వర్గాలు, పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో పది శాతం కూడా మోదీ నెరవేర్చలేదన్నారు. దేశ సంపదను కార్పొరేట్ ధనవంతులకి దోచిపెడుతున్నారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలపై బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జనగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ న్యాయవాదుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాచకొండ ప్రవీణ్‌కుమార్, జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మంద వీరస్వామి, పూలే ఆశయ సాధన కమిటీ చైర్మన్ మల్లేశ్వర్, మంద వీరస్వామి పాల్గొన్నారు.

'క్యామ' గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

యాదవ సంఘం నాయకుల ప్రచారం

సిద్దెంకిలో మాట్లాడుతున్న బక్క నాగరాజు, బాల్నె సిద్ధిలింగం

జనగామరూరల్, మే 2 : బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపుతోనే ఈ ప్రాంతం అభివృద్ధి సాధ్యమవుతుందని యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు బక్క నాగరాజు యాదవ్ అన్నారు. గురువారం జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్నె సిద్ధిలింగంతో కలిసి ఆయన మండలంలోని సిద్దెంకి గ్రామంలో మడిపల్లి సుధాకర్‌గౌడ్‌తో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో అధికారంలో వచ్చి రైతులు, ప్రజలను మోసం చేసిందన్నారు. రాక్షస పాలన సాగిస్తుందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఒక్క బస్సు ఫ్రీ తప్ప అన్ని హామీలు హామీలుగానే మిగిలిపోయాయన్నారు. పదేళ్లలో అన్ని వర్గాలకు న్యాయం చేసిన బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందన్నారు. దాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. ప్రస్తుతం ఎక్కడికి వెళ్లినా బీఆర్ఎస్ అభ్యర్థి మల్లేశ్‌కు ప్రజాధరణ వస్తున్నదన్నారు. ప్రజలు కేసీఆర్‌కు అండగా ఉండాలంటే కారు గుర్తుకు ఓటేసి మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా నాయకులు వజ్జ పరుశరాములు, కురుమ సంఘం మండల అధ్యక్షుడు బండ రవి, నాయకులు జూకంటి కిష్టయ్య, సోమిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పుప్పాల మల్లయ్య, కరుణాకర్, నరేశ్, మల్లయ్య, బాల్ నర్సయ్య, బోల్ల అంజయ్య, నాగేశ్, సత్తయ్య, సిద్ధులు, రవి పాల్గొన్నారు.

వెంకటేశ్వరపల్లెలో వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై రాజేందర్

వెంకటేశ్వరపల్లెలో వాహనాల తనిఖీ

చిల్పూరు, మే 2 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని వెంకటేశ్వరపల్లెలో గురువారం చిల్పూరు ఎస్సై ముత్యం రాజేందర్ సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాదారులు, ప్రయాణికులు రూ.50 వేల కంటే ఎక్కవ నగదుతో ప్రయాణం చేస్తే రుజువులు చూపించాలన్నారు. అనంతరం మల్కాపూర్, కృష్ణాజిగూడెంలో పోలింగ్ బూతులను పరిశీలించారు. ఎస్సై రాజేందర్, ఏఎస్సై జయకుమార్, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ వీరన్న పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలో నగదుతో పట్టుబడిన వ్యక్తులతో ఎస్సై నరేశ్‌కుమార్

రూ.2.38 లక్షల నగదు పట్టివేత

రఘునాథపల్లి, మే 2 : నిబంధనలకు విరుద్ధంగా డబ్బులతో వెళ్తున్న ఇద్దరు వ్యక్తుల నుంచి రూ.2.38లక్షలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్‌కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని సోమయ్యకుంటకు చెందిన కేతావాత్ బాబురావు తన బైక్‌పై రూ.1.80 లక్షలతో, ధర్మసాగర్ మండలం ఎలుకుర్తికి చెందిన ఉప్పలయ్య రూ.50,500తో లేలాండ్ ఆటోలో వెళ్తుండగా తనిఖీల్లో పట్టుకున్నట్లు పేర్కొన్నారు. వారి వద్ద సరైన ఆధారాలు లేకపోవడంతో డబ్బులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెల్లడించారు.

కోలుకొండ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు చంద్రమౌళి మృతి

చంద్రమౌళి(ఫైల్)

దేవరుప్పుల, మే 2: కోలుకొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు బీసు చంద్రమౌళి అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందాడు. ఈ మేరకు పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవితోపాటు గ్రామ నాయకులు చంద్రమౌళి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, గ్రామ అధ్యక్షుడు గనుపాక ఎల్లేశ్, మాజీ సర్పంచ్ కూర్నాల రవి, బోనగిరి యాకస్వామి, పాము మోహన్, ఎండీ ఖాసీం, మాచర్ల బాబు, బొట్టు ఇంద్రస్వామి, ప్రభాకర్, బాషంపెట్టి సతీశ్, రాజు, ఎల్లయ్య, స్వామి, పరశురాములు, చింత నరేశ్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న లయన్స్ క్లబ్, ఆర్యవైశ్య ప్రతినిధులు

జనగామ చౌరస్తా, మే 2 : జనగామ రైల్వే స్టేషన్ వద్ద లయన్స్ క్లబ్, ఆర్య వైశ్య మహాసభ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ అధ్యక్షుడు మాచర్ల భిక్షపతి, దాత కృష్ణవేణి, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, క్లబ్ జోన్ చైర్మన్ జైన రమేశ్, పజ్జూరి గోపయ్య, ఎడమ సంజీవరెడ్డి, గంగిశెట్టి ప్రమోద్, ఉప్పలయ్య, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఎండ వేడిమికి నిర్మానుష్యంగా మారిన జనగామ అంబేద్కర్ చౌరస్తా

మండుతున్న ఎండలు

- జఫర్‌గఢ్‌లో అత్యధికంగా 45.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- జిల్లాలో రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ

ఎండలో స్కూటీపై వెళుతున్న మహిళ

జనగామ చౌరస్తా, మే 2 : జనగామ జిల్లాలో ఈ వేసవి నిప్పుల కొలిమిని తలపిస్తోంది. గురువారం జిల్లాలో ఎండ తీవ్రత మరింత పెరిగింది. దీంతో వచ్చే 2, 3 రోజుల్లో వడగాలులతో తీవ్రత ఇంకా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ జిల్లా అధికారులు హెచ్చరిస్తున్నారు. అత్యవసరమైతే తప్పా పగటి సమయంలో ప్రజలెవరూ బయటకు రావొద్దని సూచిస్తున్నారు. జిల్లాలోని జఫర్‌గఢ్ మండలంలో అత్యధికంగా 45.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పాలకుర్తి (వావిలాల)లో కూడా 45.1 డిగ్రీలు నమోదుకావడంతో ఈ రెండు చోట్లా రెడ్‌అలర్ట్ ప్రకటించారు. అలాగే, చిల్పూరు(మల్కాపూర్)లో 44.7, కొడకండ్ల 44.5, జనగామ (పడ్లకొండ) 44.5, జనగామ అర్బన్ 44.1, పాలకుర్తి 44.0, దేవరుప్పుల (కోలుకొండ) 44.0, స్టేషన్ ఘన్‌పూర్ 43.8, పాలకుర్తి (గూడూరు) 43.5, లింగాల ఘనపూర్ 43.4, బచ్చన్నపేట 42.8, రఘునాథపల్లి 42.5, దేవరుప్పుల 42.5, బచ్చన్నపేట (పడమటి కేశవాపూర్) 42.2, తరిగొప్పుల (అబ్దుల్ నాగారం) 42.1, నర్మెట 41.8, జఫర్‌గఢ్ (కూనూరు) 41.7, స్టేషన్ ఘన్‌పూర్ (తాటికొండ) 41.0, తరిగొప్పుల 40.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో మిగతా చోట్లా ఆరెంజ్ అలర్ట్‌ను ప్రకటించారు.

ఫాదర్ కొలంబో పాఠశాల ప్రారంభం

పాఠశాల లోగోను ఆవిష్కరిస్తున్న బిషప్ ఉడుముల బాల

స్టేషన్ ఘన్‌పూర్, మే 2 : డివిజన్ కేంద్రంలోని విద్యాజ్యోతి డిగ్రి కళాశాలలో ఫాదర్ కొలంబో(సీబీఎస్‌సీ) పాఠశాలను వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుముల బాల లాంఛనంగా ప్రారంభించారు. విద్యాజ్యోతి కళాశాల ప్రిన్సిపాల్ థామస్ కిరణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉడుముల బాల హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. ఫాదర్ కొలంబో ఆశయాలను నెరవేర్చేందుకు నిరుపేదలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఇక్కడ సీబీఎస్‌సీ పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు. థామస్ కిరణ్‌ను పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎంగా నియమించారు. అనంతరం పాఠశాల లోగో, జెండా, డైరీ, యూనిఫాంను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డిప్యూటీ మేనేజర్ ఫాదర్ జయపాల్, ఫాదర్ అగస్టీన్, ఫాదర్ దాసయ్య పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

సమ్మర్ క్యాంపును ప్రారంభిస్తున్న సీఐ ముస్క రాజు

స్టేషన్ ఘన్‌పూర్, మే 2 : డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమ్మర్(బాక్సింగ్) క్యాంపును విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని సీఐ ముస్క రాజు సూచించారు. గురువారం డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ జనగామ ఆధ్వర్యంలో బాక్సింగ్ కోచ్ రాజు ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్, బాక్సింగ్ సమ్మర్ క్యాంపును సీఐతో పాటు ఎస్సై వినయ్ కుమార్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వేసవిలో సమయం వృథా చేయవద్దని, బాక్సింగ్ నేర్చుకోవడం వల్ల ఆరోగ్యంతోపాటు ఆత్మ విశ్వాసం పెరుగుతుందన్నారు. క్యాం పు పూర్తి వివరాల కోసం 82477 42746 నంబర్‌లో సంప్రదించాలని కోచ్ రాజు సూచించారు. కార్యక్రమంలో తొటిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, గుర్రపు సాయిప్రసాద్, గజ్జల రాజు, చంద్రశేఖర్ రెడ్డి, ప్రణీత్, ఓంకార్, ధనుష్, శివప్రసాద్, రవితేజ పాల్గొన్నారు.


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

కొడకండ్ల, మే 2 : మండలంలోని రేగుల గ్రామానికి చెందిన ఇట్టే లింగారెడ్డి భార్య సుభాషిణి అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గంగాదేవి కల్యాణానికి ఆహ్వానం

దేవరుప్పుల : కడవెండిలో ఈ నెల 5న యాదవులు జరుపుకునే గంగాదేవి- కాటమరాజు కల్యాణానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆహ్వానిస్తూ గ్రామానికి చెందిన యాదవులు గురువారం హనుమకొండలో ఆయనకు శుభలేఖ అందించారు. దీంతో తప్పకుండా వస్తానని ఎర్రబెల్లి వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్దగొల్ల సుడిగెల యాదయ్య, సారెగొల్ల తోటకూరి మహేశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నక్క రమేశ్, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, దుబ్బార రత్నాకర్‌రెడ్డి, ఎండీ మజర్ పాషా, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్, నాయకులు ఏరువ రఫేల్‌రెడ్డి, దొంటిక మహేశ్, సులుగురి మహేశ్, జిట్టె కొంరయ్య, ఉడుత రాజ్‌కుమార్, చెట్టిపల్లి రాంచందర్, కావటి బాస్కర్, వడిచర్ల కొంరయ్య, మల్లేషవ, నగన్న, సంపత్, స్వామి, రాజు పాల్గొన్నారు.

చెన్నూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

బీజేపీకి ఓటు వేస్తే రాజ్యాంగాన్ని మారుస్తారు

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాలకుర్తి రూరల్, మే 2 : త్వరలో జరగబోయ